# Eenadu

## Ola Drivers Mela In Hyderabad

**Date: 23/09/2015 | Edition: Hyderabad | Page: 9 | Source: Bureau | Clip size (cm): W: 8 H: 8**

India Media Monitor

**Clip: 1 of 1**

# హైదరాబాద్‌లో ఓలా 'డ్రైవర్ మేళా'

## రుణంపై కారు కొనుగోలుకు అవకాశం

ఈనాడు, హైదరాబాద్: కార్ల కంపెనీలు, ఫైనాన్స్ సంస్థలతో కలిసి హైదరాబాద్‌లో ఓలా 'డ్రైవర్ మేళా' నిర్వహిస్తోంది. 21 నుంచి జరుగుతున్న ఈ మేళా బుధవారంతో ముగియనుంది. ఈ మేళాలో డ్రైవర్లు రూ. 50,000 డౌన్ పేమెంట్ చేసి రుణం ద్వారా కారును కొనుగోలు చేసే సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు ఓలా ఒక ప్రకటనలో తెలిపింది. కొన్ని డిస్కౌంట్లు, ఇతర ప్రయోజనాలు కూడా పొందొచ్చని పేర్కొంది. ఓలా ప్లాట్‌ఫారమ్‌లోకి రావడానికి ఆసక్తి ఉన్న డ్రైవర్లు సొంత కారుతో ప్రవేశించడానికి ఇది దోహదం చేస్తుంది. టాటా, మారుతీ, హ్యుందాయ్, నిస్సాన్, మహీంద్రా, రెనాల్డ్ తదితర కార్ల కంపెనీలు, ఎస్‌బీఐ, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్, చోళా ఫైనాన్స్ తదితర ఫైనాన్స్ కంపెనీలు ఈ మేళాలో పాల్గొన్నాయి. దేశ వ్యాప్తంగా వచ్చే రెండేళ్లలో లక్ష మందికి పైగా డ్రైవర్లను కారు యజమానులను చేయాలని ఓలా భావిస్తోందని ఓలా తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ అధిపతి రవి తేజా తెలిపారు.